సత్యమేవ జయతే
సాక్షి

Date: September 14, 2017
Page No: 16

# ఐఐఎం ప్లేస్‌మెంట్ బ్రోచర్ విడుదల



బ్రోచర్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్ ప్రవీణ్ కుమార్

**ఏయూక్యాంపస్(విశాఖ తూర్పు):** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విద్యార్థుల ప్లేస్‌మెంట్ బ్రోచర్‌ను కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆవిష్కరించారు. ఐఐఎం ప్రాంగణంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు వనరులను పూర్తిస్థాయిలో వినియోగించుకుని తమ లక్ష్యాలను సాధించాలన్నారు. కష్టించేతత్వం విజయాన్ని దగ్గర చేస్తుందన్నారు. సమాజ ప్రగతికి, దేశ అభ్యున్నతికి దోహదపడే విధంగా పనిచేయాలని హితవు పలికారు. అనంతరం కలెక్టర్ ఆర్ట్ క్వేక్ లోగోను ఆవిష్కరించారు. ఐఐఎంలో ఆర్ట్ క్లబ్‌ను నిర్వహించి, ప్రోత్సహించడంపై ప్రశంసించారు. కేంద్రం సంచాలకులు ఆచార్య చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగం అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఐఐఎం విద్యార్థుల సంఘ అధ్యక్షుడు అనూప్ మహాపాత్ర, ఐఐఎం బెంగళూరు ఆచార్యులు అనిర్బన్ ఘటక్, మహమ్మద్ జావేద్ తదితరులు పాల్గొన్నారు.